TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ADAAB CYBERABAD

| ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 18 | శనివారం, 01 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల: 5/- |
|---|---|---|---|---|---|
| EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 18 | 01-08-2026 (SATURDAY) | PAGES: 4 | RS : 5/- |


### అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లలో ఈవీ, డ్రోన్

# టెక్నాలజీ కోర్సులు

## నైపుణ్యాభివృద్ధిశక్తి కార్యక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పాస్‌పోర్టు నుంచి విదేశీ కంపెనీల్లో ఉద్యోగాల వరకు టామ్‌కామ్ బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవెలియన్‌లో స్కిల్స్, క్యాపిటల్, నాలెడ్జ్ ట్రెయినింగ్ ఇనీషియేటివ్ శాఖ(శక్తి) కార్యక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించాలి : ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి గారు వివరించారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. స్కిల్ వర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి : యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైనటువంటి రీసెర్చ్ సెంటంను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. జర్మన్, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సి టీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలన్నారు. ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని ఆయన సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్?షిప్?లు ఇచ్చినట్లుగానే బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందే వారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఏటీసీల్లో(అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల)లో ఈవీ సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈవీల వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటి సర్వీసింగ్ చేయగలిగిన వారు అవసరమన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భారీగా పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ కోర్సు ఉండాలని ఆయన సూచించారు.

### అందుబాటులోకి ఫ్యామిలీ

# సర్టిఫికెట్ సేవ



**హైదరాబాద్, జులై 31:** తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు. ఇప్పటివరకు కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, ప్రజలకు సులభంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## ఆగస్టు చివరలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం



**హైదరాబాద్, జులై 31:**

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ (జఖ=జు)లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. ఖా× లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్ధిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

### ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో

## తగ్గనున్న వర్షాలు



రైతులు పంటలు వేసే వేళ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం తన నెలవారీ అంచనాలు వెల్లడించింది. మలిదశ రుతుపవన వర్షాలు సాధారణంగా కంటే తక్కువగా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అంటే ఆగస్టు, సెప్టెంబర్? వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదువుతుందని అంచనా వేసింది.
వర్షపాతం అంచనాఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశవ్యాప్త వర్షపాతం దీర్ఘకాలిక సగటు (ఎల్పీఏ)లో 94 శాతం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఒక నెల లేదా సీజన్?లో నమోదైన వర్షపాతాన్ని, సాధారణంగా 30 నుంచి 50 సంవత్సరాల సుదీర్ఘ కాలానికి సగటుగా లెక్కించడాన్ని ఎల్?పీఏ అంటారు. 1971 నుంచి 2020 వరకు చారిత్రక డేటా ప్రకారం, ఆగస్టు-సెప్టెంబర్? కాలానికి దేశవ్యాప్త సగటు వర్షపాతం (ఎల్?పీఏ) 422.8 మి.మీ.గా ఉంది.

### అశ్రునయనాల మధ్య పూర్తయిన

# 'పెద్ది' అంత్యక్రియలు

**◆భారీగా తరలివచ్చిన అభిమానులు**



**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలు అశ్రు నయనాల మధ్య పూర్తయ్యాయి. ఆయన స్వగ్రామం నల్లబెల్లిలో అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. 'పెద్ది'ని కడసారి చూసేందుకు అభిమానులు, స్థానికులు భారీగా తరలివచ్చారు. దీంతో నల్లబెల్లి గ్రామం జనసంద్రంగా మారింది. బాధాతప్త హృదయాలతో ఆయనకు వీడ్కోలు పలికారు. అంతకు ముందు..వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని నివాసానికి పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్థివదేహాన్ని తీసుకొచ్చారు. మంత్రి సీతక్క, బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు పెద్ది సుదర్శన్‌రెడ్డికి నివాళులు అర్పించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం అర్ధరాత్రి 12 గంటల 51 నిమిషాలకు తుది శ్వాస విడిచినట్లు యశోద ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. పెద్ది మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఐదురోజులు మృత్యువుతో పోరాడి : 'పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు' అనే వార్త బీఆర్?ఎస్? శ్రేణుల గుండె బరువెక్కిస్తుంది. ఈ నెల 26న ఉదయం హనుమకొండలో ఆయనకు ఛాతీలో నొప్పి రావటంతో స్థానికంగా రోహిణి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు కార్డియాక్ అరెస్ట్‌గా గుర్తించారు. గంట సేపు శ్రమించి తొమ్మిదిసార్లు సీపీఆర్ చేశాక కొంత ఫలితం కనిపించడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. 5 రోజులు మృత్యువుతో పోరాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం కన్నుమూశారు. పెద్ది మరణంతో ఆయన కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ సహా పలువురు బీఆర్?ఎస్ నేతలు ఆస్పత్రికి చేరుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. పెద్ది భౌతిక కాయాన్ని హనుమకొండకు తరలించారు. సుదర్శన్? రెడ్డికి భార్య స్వప్న, పిల్లలు నిదర్శన్? రెడ్డి, ధర్మిష్ట ఉన్నారు.

### ' సరికొత్త శిఖరాలకు భారత్- యూకే వ్యూహాత్మక

# భాగస్వామ్యం



**న్యూ ఢిల్లీ :** భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబం ధాలు, వ్యూహాత్మక భాగస్వా మ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణా మం చోటుచే సుకుంది. బ్రిటన్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆండీ బర్న్‌హామ్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్?లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఇటీవల అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే వాణిజ్య, పెట్టుబడి అవకాశాలను సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని ఇరువురు నేతలు నిశ్చయించారు. భారత్- యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సరికొత్త ఎత్తులకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాల ప్రధానులు అంగీకరించారు. ఇందులో భాగంగా పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని నిర్ణయించారుబ్రిటన్ మరోవైపు బ్రిటన్ నూతన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన ఆండీ బర్న్‌హామ్‌కు ప్రధాని మోదీ మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన పదవీకాలం విజయవంతం కావాలని మోదీ ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధానమంత్రి మోదీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. బ్రిటన్ ప్రధానితో మాట్లాడటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

### రాష్ట్రానికి డీఏపీ ఎరువుల

# సరఫరా పెంచండి



**హైదరాబాద్, జులై 31:**
రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరాను పెంచాలని కేంద్రానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్‌లో రైతులకు డీఏపీ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన్ని మంత్రి తుమ్మల కోరారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు ఆయన లేఖ రాశారు. ఆగస్టుకు 50 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ కేటాయించాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో మరో 50 వేల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 50 శాతం వరి నాట్లు పూర్తయ్యాయని ఆ లేఖలో మంత్రి తుమ్మల వివరించారు. డీఏపీ ఎరువుల డిమాండ్ భారీగా పెరుగుతోందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వ మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో డీఏపీ ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా సహకరించాలని కేంద్రానికి ఈ సందర్భంగా మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణలో 'సర్' గడువు

# పొడిగింపు.




**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) గడువును మరోసారి పొడిగించినట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి(సీఈవో) సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఆగస్టు 10వ తేదీ వరకు గడువు ను కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిందని స్పష్టం చేశారు. ఆగస్టు 10వ తేదీ వరకు ఎన్యూమరేషన్ దరఖాస్తులు తిరిగి ఇవ్వవచ్చని తెలిపారు. సవరించిన 'సర్' షెడ్యూల్ ఎన్యూమరేషన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 10-08-202పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్య వస్థీకరణ: 10-08-2026 ముసాయిదా ఓటరు జాబితాల ప్రచురణ: 17-08-2026క్లెయి మ్‌లు, అభ్యంతరాల స్వీకరణ: 17-08-2026 నుంచి 16-09-2026 వరకుక్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం (నోటీసు కాలం): 17-08-2026 నుంచి 15-10-2026 వరకుతుది ఓటరు జాబితాల ప్రచురణ: 19-10-2026

TGTEL/26/A4985
శనివారం, ఆస్టు 01, 2026
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD


# కొత్తపల్లిలో ముమ్మరంగా 'ఇంటింటి పరిశుభ్రత' అవగాహన కార్యక్రమం



**ఆదాబ్ సైబరాబాద్ ఉట్కూర్ జులై 31:** పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఆర్. నర్సిములు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపల్లి గ్రామంలో గ్రామ పం చాయతీ ఆధ్వర్యంలో ఇంటింటి పరిశుభ్రత అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా గ్రామ ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై సూచనలు చేశారు.

?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వర్షాకాలం మరియు సాధారణ రోజుల్లో ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు, నిల్వ నీరు ఉండటం వల్ల దోమలు, ఈగలు విపరీతంగా వృద్ధి చెందుతాయని హెచ్చరించారు. దీనివల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వివరించారు. ప్రతి కుటుంబం తమ ఇంటి ప్రాంగణాన్ని మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.?మంచినీటి బావులు, తొట్టెలు, డ్రమ్ములు మరియు ఇతర నీటి వనరుల వద్ద క్రిమిసంహారక మందులు చల్లడం, పరిశుభ్రత చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

?ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్. నర్సిములు, పంచాయతీ కార్యదర్శి శివశంకర్, ఆశా వర్కర్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని ప్రజలకు తగిన

# మీ సేవ కేంద్రాల్లో 'ఫ్యామిలీ సర్టిఫికెట్' అందుబాటులో

- రాష్ట్ర ప్రజల కుటుంబ వివరాలను ధ్రువీకరించేందుకు ప్రభుత్వం కొత్త సౌకర్యం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యుల వివరాలను అవసరమైనప్పుడు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు సమర్పించేందుకు వీలుగా 'ఫ్యామిలీ సర్టిఫికెట్'ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మైనారిటీస్



రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాల అమలు సందర్భంగా కుటుంబాల వివరాలను ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయాల్లో నమోదు చేసిందన్నారు. రాష్ట్రంలోని ఏ కుటుంబమైనా తమ కుటుంబానికి సంబంధించిన సమాచారం లేదా కుటుంబ సభ్యుల వివరాలు అవసరమైతే సమీపంలోని తహసీల్దార్ కార్యాలయం లేదా మీ సేవ కేంద్రాన్ని సందర్శించి ఫ్యామిలీ సర్టిఫికెట్ పొందవచ్చని తెలిపారు. ఈ సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, బ్యాంకులు లేదా ఇతర సంస్థలు కుటుంబ వివరాలను కోరినప్పుడు అధికారికంగా ధ్రువీకరించిన సమాచారాన్ని సులభంగా సమర్పించవచ్చని ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఈ చర్యతో ప్రజలకు కుటుంబ వివరాల ధ్రువీకరణ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# 28 బొగ్గు రేకుల రవాణా చేయాలి: సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి

- థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చర్యలు
- వరదల సమయంలో స్థానిక యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలి
- ఏరియా జనరల్ మేనేజర్లకు సింగరేణి సీఎండీ ఆదేశాలు

**హైదరాబాద్, జులై 31:** రాష్ట్రంలో వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అన్ని చర్యలు చేపట్టిందని సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి తెలిపారు. విద్యుత్ కేంద్రాల అవసరాలకు అనుగుణంగా ప్రతిరోజూ 28 నుంచి 32 బొగ్గు రేకులు నాణ్యమైన బొగ్గుతో సరఫరా చేయాలని అన్ని ఏరియా జనరల్ మేనేజర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో




బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్‌బర్డెన్ తొలగింపు, బొగ్గు నాణ్యత వంటి అంశాలను సమీక్షించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉత్పత్తిపై కొంత ప్రభావం పడుతున్నప్పటికీ, అవసరమైన జాగ్రత్తలు తీసుకుని నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సీఎండీ సూచించారు. అలాగే వర్షాకాలంలో భూగర్భ గనుల నుంచి ఉత్పత్తి పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ విద్యుత్ అవసరాలకు సింగరేణి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో 75 నుంచి 80 శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తోందని తెలిపారు.

గోదావరి నది పరివాహక ప్రాంతంలోని సింగరేణి ప్రాంతాల్లో వరదల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అవసరమైన సమయంలో స్థానిక యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సింగరేణి రెస్క్యూ బృందాలు, వివిధ శాఖల అధికారులు తక్షణ సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

అదేవిధంగా అన్ని ఓపెన్‌కాస్ట్ గనుల్లో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంతో పాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తులో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు 500 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగింపు లక్ష్యాల సాధన కోసం కొత్త గనుల ప్రాజెక్టులకు అవసరమైన అన్ని చట్టపరమైన అనుమతులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ & ప్లానింగ్), గౌతమ్ పొట్రు (పర్సనల్ & ఫైనాన్స్), ఎం. తిరుమలరావు (ఈ అండ్ ఎం), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ & మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ యువకులు



**ఆదాబ్ సైబరాబాద్, మల్కాజ్‌గిరి :** వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వాజ్‌పేయి నగర్‌కు చెందిన పలువురు బీజేపీ యువకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జక్కుల కిరణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నర్సింగ్ ముదిరాజ్, శ్యామ్, ప్రసాద్, రాజేష్, ఉమేష్, సుమేష్, యశ్వంత్, వెంకటేష్ యాదవ్, సాయిరామ్ సింగ్, నవీన్ కుమార్ తదితరులు పార్టీలో చేరారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పా ర్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. కార్యక్ర మంలో జేపీసీ వెంకన్న, జక్కుల కిరణ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీధర్, విజయ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ నేతల పర్యవేక్షణ

- నాలుగు పోలింగ్ బూతుల పరిశీలించిన,
- కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి బక్కని నర్సింగరావు,

**ఆదాబ్ సైబరాబాద్ , కీసర :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనల మేరకు కొనసాగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను కోరారు. చీర్యాల--కీసర డివిజన్ పరిధిలోని నాలుగు పోలింగ్ బూతులను శుక్రవారం పరిశీలించిన వారు, ఓటరు నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో మాట్లాడిన నాయకులు, ప్రతి అర్హుడైన ఓటరుకి అవకాశం కల్పించేలా ఇంటింటికీ వెళ్లి ఫారాల సేకరణను వేగవంతం చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పటిష్ఠంగా నిర్వహించాలని కోరారు. అలాగే ఇప్పటి వరకు ఫారాలు తిరిగి సమర్పించని ఓటర్ల వివరాలను సంబంధిత రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. దీంతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా



పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బక్కని నర్సింగరావు, మాజీ కాంగ్రెస్ పార్టీ కీసర మండల అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, ఏలూరు శ్రీను, సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై బీజేపీ ఆందోళన..




- సీఎం, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

**ఆదాబ్ సైబరాబాద్, ఇసిఐఎల్ :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్ ఛార్జీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త "ఫీజు బకాయి--బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఈసీఐఎల్ ప్రాంతంలో పలు కళాశాలలను సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్ ఛార్జీల బకాయిలు విడుదల కాక విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చుంచుల నాగరాజు ఉద్యోగ విరమణ, అభినందన సభ

**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం:** స్థానిక ఖమ్మం జిల్లా ఉపాధి మరియు శిక్షణ కార్యాలయం నందు చుంచుల నాగరాజు ఖమ్మం జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసు నందు డ్రైవర్ గా పనిచేస్తూ, ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది.

ఈ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన పెద్దలు ఖమ్మం జిల్లా ఉపాధి అధికారి ఎస్.మాధవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి అధికారి కే.శ్రీరామ్ రిటైర్డ్ జిల్లా ఉపాధి అధికారి దేవేందర్ మరియు జూనియర్ ఉపాధి అధికారి నాగమణి మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సిబ్బంది మరియు వివిధ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది చుంచుల నాగరాజు కి ఉద్యోగ విరమణ



ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారులు మాట్లాడుతూ, ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో ఆనందంతో కుటుంబ సమేతంగా సుఖశాంతులు కలిగి ఉండాలని మనసారా కోరుకుంటున్నామని, మీ సేవలు చిరస్మరణీయమని మీ భవిష్యత్తు జీవితముచాలా ఆనందం గడపాలని ఆకాంక్షిస్తూ, ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఎం.డి హకీమ్, టీ.పంతులు మరియు బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 42 ఏళ్ల పోలీస్ సేవకు ఘన నివాళి

- విధులకు వీడ్కోలు పలికిన సయ్యద్ అమీర్ అలీ.

**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :** ప్రజాసేవనే పరమావధిగా భావించి 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, ధైర్యసాహసాలతో సేవలందించిన సయ్యద్ అమీర్ అలీ అధికారికంగా పదవీ విరమణ పొందారు. సేవా కాలమంతా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన ఆయన తన విధులను అంకితభావంతో నిర్వహించి సహచరుల ప్రశంసలు, ప్రజల అభిమానాన్ని పొందారు. క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా నిలిచిన ఆయన పోలీసు శాఖలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలు సేవా పతకాలు, ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందుకుని తన సేవలను మరింత గౌరవప్రదంగా నిలిపారు. ఈ సందర్భంగా సహచర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సయ్యద్ అమీర్ అలీకి ఘనంగా వీడ్కోలు పలుకుతూ ఆయన సేవలను కొనియాడారు. ఒక యూనిఫాం ఈ రోజు విశ్రాంతి తీసుకుంటోంది.

కానీ ఆ యూనిఫాంలో నిలిచిన నిజాయితీ, ధైర్యం, కర్తవ్యనిష్ఠ, ప్రజాసేవ చరిత్రగా చిరకాలం నిలిచిపోతాయి. 42 ఏళ్ల అంకిత జీవితానికి హృదయపూర్వక సెల్యూట్ అంటూ పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ




ఆయనకు ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు కలగాలని అందరూ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపత్ని: సలీమా సయ్యద్‌కుమారుడు: సయ్యద్ టిప్పు సుల్తాన్, కుమార్తెలు: సయ్యద్ రాజియా సుల్తానాహమేరా మొహమ్మద్ అల్లుళ్లు: సయ్యద్ అఫ్జల్ బాషామొహమ్మద్ అబ్దుల్ ఘనీ కోడలు: తాహిరా సుల్తానామనవలు -- మనవరాళ్లు: రుబైజా ఫాతిమా అబ్దుల్ ముకీత్, ఉజైర్ అహ్మద్, ఎరమ్ ఘనీ, ఒమర్ ఫర్హాన్, అర్ఫా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు అడ్డుకట్ట.. గుంతలు పూడ్చిన మొకిలా పోలీసులు

**ఆదాబ్ సైబరాబాద్, శంకర్ పల్లి :-** గండిపేట--శంకర్‌పల్లి ప్రధాన రహదారిపై దొంతనపల్లి గ్రామ శివారులో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద గుంతలు ఏర్పడి రహదారి అధ్వాన్నంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ప్రమాదాల ముప్పు కూడా పెరిగింది. ఈ పరిస్థితిని గమనించిన మొకిలా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సురేష్ గౌడ్, కానిస్టేబుల్ మోహన్ స్వయంగా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టి గుంతలను పూడ్చించారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు కొంత ఊరట లభించింది. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల మొదటి ప్రాధాన్యం. ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. రోడ్డును వెంటనే మరమ్మతు చేయడంతో వాహనదారులు మొకిలా పోలీసుల సేవా భావాన్ని అభినందిస్తూ



కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు చూపిన చొరవ ఆదర్శప్రాయమని స్థానికులు ప్రశంసించారు.

# వెలుగుమట్ల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో ర్యాలీ లో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు

- అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన.
- విలేఖరుల సమావేశంలో పాల్గొన్న పొడకండి రాంబాబు.

**ఆదాపు సైబరాబాద్, ఖమ్మం :** వెలుగుమట్ల లో నిరుపేదల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా శుక్రవారం ఖమ్మం లో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించినట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేవీసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు తెలిపారు.
అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెలుగుమట్ల పేద ప్రజల ఇల్లు కూల్చడం దుర్మార్గపు చర్యను ఖండిస్తూ, బీసీ ఎస్సీ ఎస్టీ జేవీసీ విశారదన్ మహారాజ్ నేతృత్వంలో మహా ధర్నా అమర నిరాహార దీక్షల ఫలితంగా వెలుగుమట్లలోనే ప్రభుత్వం 311 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం మిగతా 500 మందికి ఆయా కారణాల చేత వారికి ఇవ్వకపోవడం దారుణం అని ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సుదీర్ఘ పోరాట ఫలితంగా వారికి కూడా ఇస్తామని ముందుకు రావడంమే కానీ వెలుగుమటలు కాకుండా వేరే ప్రాంతంలో ఇవ్వటాన్ని నిరసిస్తూ వెలుగుమట్లలోనే వారికి కూడా ఇల్లు ఇవ్వాలని ఆగస్టు ఒకటి మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ వరకు వెలుగుమట్ల బాధితులతో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యల వల్ల గుడిసె వాసులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. నేడు ఖమ్మంలో జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, బీసీ ఎస్సీ ఎస్టీ జేవీసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజాతంత్ర అభ్యుదయ మానవతావాదులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. బాధితురాలు సుమలత మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వెలుగుమట్లలో ఇల్లు ప్రకటించకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కేతవరపు కృష్ణారావు , వెలుగుమట్ల బాధితులు వట్టే ఉదయ్, ఎండీ అమిత్, మట్ట నవ్య, మౌనిక, పోలూరి రాము, శివరాత్రి కృష్ణ, బుజ్జి నరసింహారావు, హసీనా, డి. రాము, వేముల కోటేశ్వరరావు, ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆగస్టు 1న 2,24,793 లక్షల మంది లబ్ధిదారులకు రూ.98.12 కోట్ల ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

**.....జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**

**విజయవాడ: జూలై 31,2026.**

జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా ఆగస్టు 1వ తేదీన విస్తృత స్థాయిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. మొత్తం 2,24,793 మంది లబ్ధిదారులకు రూ.98.12 కోట్ల విలువైన సామాజిక పింఛన్లను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పథకం కింద ప్రతినెల మాదిరిగానే ఈసారి కూడా పింఛన్లను సమయానికి అందించేందుకు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయ సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 1వ తేదీ ఉదయం నుంచే స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పింఛన్లు అందజేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాలు మరియు పట్టణ ప్రాంతాల్లో



లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.98,11,85,500 కోట్ల నిధులను పంపిణీకి సిద్ధం చేసి, పారదర్శకంగా, సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, గౌరవంతో పింఛన్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. పంపిణీ సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రతి లబ్ధిదారునికి పింఛన్ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఎన్టీఆర్ జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల




- జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అవకాశం -- అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా
- ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావాలి --

**... జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ**

**విజయవాడ: జూలై 31,2026.**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ (రాజూవఏఋఖశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ--ూ×=--2026) కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ శుక్రవారం విజయవాడ కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారికంగా విడుదల చేశారు.

జిల్లాలో 15.89 లక్షల మంది ఓటర్లు నమోదు

ముసాయిదా ఓటర్ల జాబితా-2026 ప్రకారం జిల్లా జనాభా 24,45,334 కాగా, మొత్తం 15,89,731 మంది ఓటర్లు నమోదయ్యారు. వారిలో 7,71,648 మంది పురుషులు, 8,17,936 మంది మహిళలు, 147 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే అధికంగా నమోదవడం విశేషం. స్త్రీ-పురుష నిష్పత్తి 1060 కాగా, ప్రతి వెయ్యి మంది జనాభాకు 650 మంది ఓటర్లు ఉన్నారు.

డబ్ల్యూడీ, సర్వీస్ ఓటర్ల వివరాలు

జిల్లాలో 13,755 మంది దివ్యాంగ (ూఖణ) ఓటర్లు నమోదయ్యారు. అలాగే 367 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా, వారిలో 337 మంది పురుషులు, 30 మంది మహిళలు ఉన్నారు.

1936 పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా జాబితా అందుబాటులో

ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నమోదు అధికారుల (జు=ూ) కార్యాలయాలు, సహాయ ఎన్నికల నమోదు అధికారుల (ూజు=ూ) కార్యాలయాలు, అలాగే 1,936 పోలింగ్ కేంద్రాల్లో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచారు.

క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు నెల రోజుల గడువు

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ముసాయిదా జాబితాలో పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులు అవసరమైతే జూలై 31 నుంచి ఆగస్టు 30, 2026 వరకు సంబంధిత బూత్ లెవల్ అధికారి (దీూ), తహశీల్దార్, సహాయ ఎన్నికల నమోదు అధికారి (ూజు=ూ), ఎన్నికల నమోదు అధికారి (జు=ూ) కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

నోటీసుల జారీ, అభ్యంతరాల పరిష్కారం సెప్టెంబర్ 28 వరకు

సవరణల ప్రక్రియలో భాగంగా జూలై 31 నుంచి సెప్టెంబర్ 28, 2026 వరకు నోటీసుల జారీ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిశీలన, విచారణ, పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా

అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిష్కారం అనంతరం 2026 అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా అధికారికంగా ప్రచురించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారం-6తో పాటు ాఅఅవఞబతీవ-ణ సమర్పించి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రత్యేక సమగ్ర సవరణలో అవసరమైన వివరాలు సమర్పించని వారు లేదా సమర్పించిన వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. నోటీసు అందుకున్న వారు నిర్ణీత గడువులోపు అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించారు.

గుర్తింపు కోసం 11 రకాల చెల్లుబాటయ్యే పత్రాలు

ఓటరు నమోదు లేదా వివరాల ధృవీకరణ కోసం క్రింది పత్రాల్లో ఏదైనా సమర్పించవచ్చు.

ప్రభుత్వం/పీఎస్‌యూ ఉద్యోగి లేదా పింఛనుదారుల ఐడీ /ూూ

01-07-1987కు ముందు ప్రభుత్వం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రం

జనన ధ్రువీకరణ పత్రం

పాస్‌పోర్ట్

మెట్రిక్యులేషన్ లేదా విద్యా ధ్రువపత్రం

శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం (ూ=జ)

అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం

ాదీజ / ాజ / ాు కుల ధ్రువీకరణ పత్రం

చీ=జ (వర్తించే ప్రాంతాల్లో)

లికుటుంబ రిజిస్టర్

ప్రభుత్వం జారీ చేసిన భూమి లేదా ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం

నియోజకవర్గాల వారీగా సాధారణ ఓటర్లు

తిరువూరు (ఎస్సీ): 1,95,574 మంది (పురుషులు -- 96,252, మహిళలు -- 99,316, థర్డ్ జెండర్ -- 6)

విజయవాడ పశ్చిమ: 2,35,721 మంది (పురుషులు -- 1,15,786, మహిళలు -- 1,19,902, థర్డ్ జెండర్ -- 33)

విజయవాడ సెంట్రల్: 2,59,092 మంది (పురుషులు -- 1,25,076, మహిళలు -- 1,33,967, థర్డ్ జెండర్ -- 49)

విజయవాడ తూర్పు: 2,49,985 మంది (పురుషులు -- 1,21,442, మహిళలు -- 1,28,522, థర్డ్ జెండర్ -- 21)

మైలవరం: 2,64,459 మంది (పురుషులు -- 1,27,737, మహిళలు -- 1,36,702, థర్డ్ జెండర్ -- 20) --- జిల్లాలో అత్యధిక ఓటర్లు నమోదైన నియోజకవర్గం.

నందిగామ (ఎస్సీ): 1,91,709 మంది (పురుషులు -- 92,883, మహిళలు -- 98,818, థర్డ్ జెండర్ -- 8)

జగ్గయ్యపేట: 1,93,191 మం...

# పిల్లిగుండ్లలో ఘనంగా వనమహోత్సవం



**రంగారెడ్డి జిల్లా :** శంకర్‌పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామాన్ని పచ్చని గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం నాటిన మొక్కలను బాధ్యతగా పెంచాలని పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు సహకారం అందించారు. గ్రామంలో మరిన్ని హరిత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పురోహిత అర్చక రత్న!

- బిరుదు దక్కించుకున్న ఏల రాము రామానుజాచార్య
- ఘనా సత్కారాం
- చింతల్ పురోహితునికి అరుదైన గౌరవం




**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్‌కు చెందిన ప్రముఖ పురోహితుడు ఏల రాము రామానుజాచార్యకు "పురోహిత అర్చక రత్న" బిరుదుతో ఘన సత్కారం లభించింది. ఇటీవల తమిళనాడులోని శ్రీరంగంలో అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘం 28వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరోహిత్య రంగంలో విశిష్ట సేవలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజానికి అందించిన సేవలను గుర్తించి జగద్గిరిగుట్ట చింతల్ ద్వారకానగర్‌కు చెందిన ఏల రాము రామానుజాచార్యను "పురోహిత అర్చక రత్న" బిరుదుతో సత్కరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జాతీయ అధ్యక్షుడు గుర్రం బొజ్జయ్య శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండు శాస్త్రి, ప్రముఖ పండితుడు సీత వంశీ భట్టాచార్యులు మాట్లాడుతూ, రాము రామానుజాచార్యులు ఎన్నో సంవత్సరాలుగా పౌరోహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తూ ధార్మిక విలువలను సమాజంలో పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.
ఈ అరుదైన గౌరవం లభించడంతో రాము రామానుజాచార్యను కుటుంబ సభ్యులు, శిష్యులు, భక్తులు, స్థానికులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి: భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్

**పటాన్‌చెరు, జూలై 31:** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు నిలిచిపోయిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో పటాన్‌చెరు అసెంబ్లీ పరిధిలో సమరభేరి మోగించారు. భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్ రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ పిలుపు మేరకు, సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్ అధ్యక్షులు బోర్ర ప్రవీణ్ యాదవ్ సూచనలతో బీరంగూడ ప్రాంతంలో విస్తృత నిరసన మరియు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక అన్న అకాడమీ కాలేజ్, గరుడ కాలేజ్ మరియు విజన్ ఒకేషనల్ కాల?జీలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రతి విద్యార్థి నుండి సంతకాలు సేకరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటోందని, వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే భవిష్యత్తులో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆగస్టు 1 నుంచి మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ

- రేషన్ కార్డుల ఈకేవైసీ గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు

**మెదక్, జూలై 31** మెదక్ జిల్లా పరిధిలోని అన్ని రేషన్ కార్డుదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్--2026 నెలలకు సంబంధించిన మూడు నెలల బియ్యం కోటాను ఆగస్టు 1 నుంచి తమ సమీప ఫెయిర్ ప్రైస్ షాపుల (ఎఫ్ సి ఎస్) ద్వారా ఒకేసారి పొందాలని జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద తెలిపారు. అలాగే రేషన్ కార్డులోని ప్రతి కుటుంబ సభ్యునికి ఆగస్టు 31లోపు ఈ కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయించాలని సూచించారు. చిన్నారుల ఈ కేవైసీ ను ఐరిస్ డివైస్ ద్వారా సులభంగా నమోదు చేయవచ్చన్నారు. ఎఫ్ పి ఎస్ డీలర్లు నిర్ణీత సమయానికి దుకాణాలు తెరిచి మూడు నెలల బియ్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని, ఈ కేవైసీ పెండింగ్‌లో ఉన్న ప్రతి లబ్ధిదారునికి సమాచారం అందించి 100 శాతం ఈకేవైసీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో మైక్ అనౌన్స్‌మెంట్‌ల ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ, ఈకేవైసీవ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, బియ్యం పంపిణీతో పాటు ఈ కేవైసీ ప్రక్రియను సమాంతరంగా నిర్వహించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# వృద్ధురాలి హత్య కేసులో దంపతులకు జీవిత ఖైదు

**మెదక్ టుడే జులై 31:** వృద్ధురాలిని హత్య చేసి రూ.4 లక్షల నగదును అపహరించిన కేసులో నిందితులైన బి. కీరాజీ (36), జక్కుల చంద్రకళ (34)లకు మెదక్ జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.14 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, 2020 అక్టోబర్ 11న ఆర్థిక ఇబ్బందుల కారణంగా చంద్రకళ తల్లి రాధను హత్య చేసి ఆమె వద్ద ఉన్న రూ.4 లక్షల నగదును నిందితులుఅపహరించారు. దర్యాప్తులో నేరం రుజువుకావడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. నీలిమ జీవిత ఖైదు శిక్ష విధించారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించిన దర్యాప్తు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. వెంకటేశ్, కోర్టు లైజనింగ్ అధికారులు, పోలీసు సిబ్బంది కృషిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

# రేషన్ కార్డు ఈ-కేవైసీ గడువు పొడిగింపు - ఆగస్టు 31 వరకు ఛాన్స్

హైదరాబాద్ : జాతీయ ఆహార భద్రత చట్టం కింది రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. రాష్ట్రంలో రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువు నేటితో ముగియనుండగా, దాన్ని ఆగస్టు 31 వరకు పొడిగించింది. రాష్ట్రంలో నిర్వ హిస్తున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ, ఆగస్టుతో పాటు సెప్టెంబరు, అక్టోబరు నెలలకు సంబంధించిన ప్రజా పంపిణీకి రంగం సిద్ధమైన దృష్ట్యా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని జిల్లాల పౌర సరఫరాల శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తాజా నిర్ణయం రీత్యా అర్హులైన ప్రతి ఆహార భద్రత కార్డుదారులు రేపటి నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్? ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడంతో పాటు మూడు నెలల రేషన్ సరకులు పొందవచ్చు.జీహెచ్ఎంసీ పరిధిలో అత్యధిక లబ్ధిదారులు : గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు పోర్టబిలిటీ సౌకర్యం ఉపయోగించుకోవడం ద్వారా తమకు అను కూలమైన చౌక ధరల దుకాణం నుంచి రేషన్ పొందవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల



సంఖ్య ఒక కోటి 6 వేలు ఉండగా లబ్ధిదారుల సంఖ్య 3,42,50,110 వరకు ఉన్నారు. ఇది దృష్టిలో పెట్టుకుని లబ్ధిదారులకు 2.15 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సజావుగా పంపిణీ చేసేందుకు జిల్లాల అధికా రయంత్రాంగం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసింది. ప్రత్యేకించి ఒక్క జీహెచ్ఎంసీ పరిధిలోనే 15,97,303 రేషన్ కార్డులు ఉండగా 58,57,058 మంది లబ్ధిదారులు నమోదై ఉన్నారు.రంగారెడ్డి జిల్లాల్లో ఇంకా 65 శాతమే పూర్తి : జీహెచ్ఎంసీ పరిధిలో ఇంకా 20 శాతం కార్డుదారులు ఈ-కేవైసీ చేయించుకోలేదు. రంగారెడ్డి జిల్లాలో 6,75,864 లబ్ధిదారుల కుగాను 23,04,980 మంది సభ్యులు నమోదై ఉన్నారు. ఇప్పటి వరకూ రంగారెడ్డి జిల్లాల్లో కూడా 35 శాతం ఈ-కేవీసీ ప్రక్రియ పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో రేపటి నుంచి పంపిణీ చేసేందుకు హైదరాబాద్ జిల్లాలో 8,43,607 ఆహార భద్రత కార్డుదారులకు ప్రభుత్వం 59,602,822 మెట్రిక్ టన్నుల బియ్యంతో పాటు 7,279,513 మెట్రిక్ టన్నుల గోధుమ లు కేటాయించింది.వీలైనంత త్వరగా సరకులు తీసుకోవాలి : రేషన్ ద్వారా లబ్ధిదా రులకు బియ్యం ఉచితంగా గోధుమలు కిలోకు రూ.7 చొప్పున అందిస్తున్నారు. 653 చౌక ధర ల దుకాణాల ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయనున్నట్లు హైదరాబాద్ జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ వెల్లడించారు. తెలంగాణలో అన్ని జిల్లాల్లో అర్హులైన ఆహార భద్రత కార్డుదారులు ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు తమ మూడు నెలల రేషన్ పొం దవచ్చు. నెల మొత్తం సాగనున్నందున ఇక చివరి రోజుల్లో కార్డుదారుల రద్దీ నివారిం చేందుకు వీలైనంత వరకు త్వరగా రేషన్ సరకులు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ లబ్ధిదారులకు సూచించింది.లబ్ధిదారులు అవకా శాన్ని వినియోగించుకోవాలి : రేషన్ ఈ-కేవైసీ గడువు సమీపిస్తున్న క్రమంలో రద్దీ నుంచి అధిగమించేందుకు సమాయత్తమవుతున్నారు. దీని కోసం అధిక శాతం చౌక ధరల దుకాణాల్లో ముందస్తుగా టోకెన్లు జారీ చేసి డీలర్లు రేషన్ పంచులకు బియ్యం ఉచితంగా గోధుమలు కిలోకు పిణీ చేసేందుకు ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు, సర్? ప్రక్రియ సజావుగా సాగేందుకు ఈ-కేవైసీ పూర్తి చేసుకునే గడువు ఆగస్టు 31వ తేదీ వరకు పొడగించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా ఈ-కేవీసీ పూర్తి చేయని లబ్ధిదారులు ఈ అవకాశం వినియోగించుకుని తమ బయోమెట్రిక్ తప్పనిసరిగా చేయించు కోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయా

హైదరాబాద్, జులై 31 : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి () ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు.విదేశీ ఉద్యోగాల కోసం ఒప్పందాలు..విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం -- మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పం దాలు చేసుకున్నట్లు తెలిపారు. ఈరోజు (శు క్రవారం) మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలి..విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని



అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారుస్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలి..బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్,‾ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు.

# హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై తెలంగాణ సీఎస్ కీలక ఆదేశాలు



హైదరాబాద్, జులై 31 : రాష్ట్ర ఉద్యోగుల హెల్త్ కేర్ ట్రస్ట్‌పై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ (శుక్రవారం) సచివాల యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై సంబంధిత అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలు అశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉ ద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత బలోపేతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్ష జరపాలని ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ఆస్పత్రుల సేవల నాణ్యతపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు.అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు మార్గనిర్దేశం చేశారు. 24 గంటల హెల్ప్ సిస్టమ్, వేగవంతమైన అనుమతి ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఉ ద్యోగులు, పెన్షనర్లకు ఆలస్యం లేకుండా వెంటనే వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. పారదర్శకంగా, సమర్థవంతం గా ఈ ట్రస్ట్‌ను నిర్వహించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

# పెద్ది ఇక లేరు - నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కన్నుమూత

నర్సంపేట: తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే (నర్సంపేట) పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూశారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల 51 నిమిషాలకు తుది శ్వాస విడిచినట్లు యశోద ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. పెద్ది మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నం టాయి. బీఆర్ఎస్ నేతలు ఆయన భౌతిక కాయానికి ఆస్పత్రిలో నివాళి అర్పిం చారు. స్వగ్రామం నల్లబెల్లిలో ఇవాళ పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలు జరగనున్నాయి. హనుమకొండకు పెద్ది భౌతిక కాయం : 'పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు' అనే వార్త బీఆర్ఎస్ శ్రేణుల గుండె బరువెక్కిస్తుంది. ఈ నెల 26న ఉదయం హనుమకొండలో ఆయనకు ఛాతీలో నొప్పి రావటంతో స్థానికంగా రోహిణి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు కార్డియాక్ అరెస్ట్‌గా గుర్తించారు. గంట సేపు శ్రమించి తొమ్మిదిసార్లు సీపీఆర్ చేశాక కొంత ఫలితం కనిపించడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. 5



రోజులు మృత్యువుతో పోరాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం కన్నుమూశారు. పెద్ది మరణంతో ఆయన కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ సహా పలువురు బీఆర్?ఎస్ నేతలు ఆస్పత్రికి చేరుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. పెద్ది భౌతిక కాయాన్ని హనుమకొండకు తరలించారు. సుదర్శన్ రెడ్డికి భార్య స్వప్న, పిల్లలు నిదర్శన్? రెడ్డి, ధర్మిష్ట ఉన్నారు.అంచెలంచెలుగా ఎదిగిన పెద్ది : 1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లిలో రైతు కుటుంబంలో జన్మిం చిన సుదర్శన్ రెడ్డి రాజకీయాల్లో అంచెల ంచెలుగా ఎదిగారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన, 2014లో నర్సంపేట నుంచి బీఆర్ఎస్ తం ఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాల య్యారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని ప్రతిజ్ఞ చేసి రాష్ట్రం సిద్ధించిన తరువాతే 2017లో లక్ష్మీ ప్రసన్న(స్వప్న)ను వివాహమాడారు. 2016లో తెలంగాణ సివిల్ సప్లయ్స్? కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేశారు. 2018లో నర్సంపేట నుంచి బీఆర్?ఎస్? ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవి చూశారు. పెద్ది అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం ఆయన స్వగ్రామం నల్లబెల్లిలో నిర్వహించనున్నారు.పెద్ది సుదర్శన్? రెడ్డి ప్రస్థానం :1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లిలో సుదర్శన్ రెడ్డి జననంవిద్యార్థి రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డికాంగ్రెస్ పార్టీలోనూ పని చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి2001లో అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరిన పెద్ది సుదర్శన్ రెడ్డి2001లో దుగ్గొండి నుంచి జడ్పీటీసీగా ఎన్నికైన పెద్ది సుదర్శన్ రెడ్డికేసీఆర్‌తో తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న సుదర్శన్ రెడ్డికేసీఆర్‌కు నమ్మకస్తుడిగా ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డిటీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా పని చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డిచాలా కాలం ఉమ్మడి వరంగల్ టీఆర్ఎస్ అధ్యక్షుడిగా పని చేసిన సుదర్శన్ రెడ్డిటీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడిగా సుదర్శన్ రెడ్డి బాధ్యతలు2014లో నర్సంపేట నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓటమి పాలైన సుదర్శన్ రెడ్డి2016 నుంచి రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్‌గా సుదర్శన్ బాధ్యతలు2018లో నర్సంపేట నుంచి మొదటిసారి అసెంబ్లీకి ఎన్నికైన సుదర్శన్ రెడ్డి2023లో మూడోసారి నర్సంపేట నుంచి పోటీ చేసి సుదర్శన్ రెడ్డి ఓటమి

# భద్రాచలం వద్ద 43 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం

హైదరాబాద్ :ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఈ ఉదయం 8 గంటలకు 40.2 అడుగులకు చేరిన గోదావరి, 10 గంటల వరకు 43 అడుగులకు చేరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదల వల్ల నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శబరి నది ప్రవాహంతో గోదావరికి పోటు : గోదావరి నీటి మట్టం పెరగడంతో స్నాన ఘాట్? ప్రాంతం వద్ద చాలా మెట్లు, విద్యుత్? స్తంభాలు వరద నీటిలో మునిగాయి. కల్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. గోదావరి దిగువన ఉన్న శబరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శబరి పోటు ఉండటం వల్ల దిగువ ప్రాంతానికి వెళ్లే నీరు నెమ్మదిగా ప్రవహిస్తోంది. ఫలితంగా భద్రాచలం వద్ద వరద నీరు పెరుగుతోంది.

తెలంగాణలోని పలు జలశయాల్లో నీటి మట్టాలు ఇలా :

ఎస్సారెస్పీ ప్రాజెక్టు :



శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 74,950 క్యూసెక్కుల ప్రవాహం
శ్రీరాంసాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు
శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుత నీటినిల్వ 21.7 టీఎంసీలు
శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులు
శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 1,069 అడుగులు


నిజాం సాగర్ ప్రాజెక్టు :

కామారెడ్డి: నిజాంసాగర్ ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4,530 క్యూసెక్కులు
నిజాంసాగర్ పూర్తిస్థాయి సామర్థ్యం 17.8 టీఎంసీలు
నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం నీటినిల్వ 7.8 టీఎంసీలు

ఎల్లంపల్లి ప్రాజెక్టు :

పెద్దపల్లి జిల్లా : ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం
శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4.49 లక్షల క్యూసెక్కులు
శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 30 గేట్లు ఎత్తిన అధికారులు
ఎల్లంపల్లి ప్రాజెక్టు మొత్తం ఔట్‌ఫ్లో 4,64,645 క్యూసెక్కులు
ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి నిల్వ 19.64 టీఎంసీలు
ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 20.17 టీఎంసీలు
జూరాల ప్రాజెక్టుజూరాల జలాశయానికి ఇన్‌ఫ్లో లక్ష క్యూసెక్కులు
జూరాల ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 318.51 మీటర్లు
జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 317.59 మీటర్లు
జూరాల ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ 9.65 టీఎంసీలు
జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటినిల్వ 7.81 టీఎంసీలు
జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.5 లక్షల క్యూసెక్కులు
భూపాలపల్లి: కాళేశ్వరం త్రివేణి సంగమంలో జలకళ
కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద 9.93 మీటర్లకు చేరిన ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరి, ప్రాణహిత నదుల సరస్వతి పుష్కర్‌ఘాట్ మెట్ల పైనుంచి ప్రవహిస్తున్న నదులు

# ఆగస్టు 3.. 'సర్'కు ఆఖరు తేదీ



సిద్దిపేట: ఓటర్ల ప్రాథమిక హక్కును తేల్చే సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు చివరి ఘట్టానికి చేరింది. మరో నాలుగు రోజుల్లో గడువు ముగియనుండగా, జిల్లాలో ఇంకా 1.15 లక్షల మంది ఓటర్ల భవితవ్యం ఆన్‌లైన్ కాకుండా కాగితాలకే పరిమితమై ఉంది. ఇప్పటివరకు 87.67 శాతం డిజిటలైజేషన్ పూర్తయినప్పటికీ... పట్టణ ఓటర్ల నిర్లక్ష్యం, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారి దోబూచులాట బీఎల్‌వోలను తీవ్ర ఒత్తిడిలోకి నెడుతోంది. చివరి నిమిషంలో సర్వర్లు మొరాయించే ప్రమాదం ఉన్నందున, ఇప్పుడే స్పందించకపోతే రేపటి జాబితాలో ఓటరుగా పేరు మాయమైనా ఆశ్చర్యం లేదు!జూన్ 25న ప్రారంభమైన సర్ ప్రక్రియకు పెంచిన గడువు మరో నాలుగు రోజుల్లో, అంటే ఆగస్టు 3వ తేదీతో పూర్తికానుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9,92,967 మంది ఓటర్లు ఉండగా, గురువారం నాటికి 8,70,509 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయింది. దీంతో జిల్లాలో నమోదు ప్రక్రియ 87.67 శాతానికి చేరింది. అయితే ఇంకా 1,15,664 ఫారాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉండటంతో, నిర్ణీత సమయంలోగా లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు, బీఎల్‌వోలు శ్రమిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో సీబీఐ అధికారుల విస్తృత సోదాలు

హైదరాబాద్, అమరావతి, జులై 31: తెలుగు రాష్ట్రాల్లో సీబీఐ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. పది ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఎన్‌సీఎస్ షుగర్స్ లిమిటెడ్ కంపెనీతో పాటు డైరెక్టర్లకు సంబంధించిన పలు ప్రాంతాల్లోని ఆస్తులపై సోదాలు చేస్తున్నారు. చెన్నైలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రుణం తీర్చుకొని ఎన్సీఎస్ కంపెనీ నిర్వాహకులు ఎగ్గొట్టినట్లు అధికారులు తెలిపారు.రూ.105 కోట్ల రుణం తీసుకొని ఎన్సీఎస్ షుగర్ కంపెనీ తిరిగి చెల్లించలేదని సీబీఐ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, విజయనగరం, కాకినాడల్లోని పది ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. నకిలీ పత్రాలను అసలైనవిగా బ్యాంకుకు సమర్పించి ఎన్సీఎస్ కంపెనీ నిర్వాహకులు రుణ సదుపాయాలు పొందారని తెలిపారు. ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# రంగనాథ్‌ను త్వరగా బదిలీ చేయండి

హైదరాబాద్ : హైడ్రా, శాంతాశ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో హైకోర్టు ఉత్వర్వులు ఎట్టకేలకు వెలువడ్డాయి. హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు తెలిపింది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లటం చట్టవిరుద్ధమన్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎస్‌కు సూచించింది.ఇందుకు తాతా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉదహరించింది. చట్టబద్ధపాలన మాత్రమే కొనసాగాలని, వ్యక్తుల




పాలన కాదని కోర్టు స్పష్టం చేసింది. వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణశాసనం అవుతుందని, వ్యక్తి ఆధిపత్యం పెరిగిందనేందుకు ఇదొక ఉదాహరణ అని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.ఇదీ కేసు నేపథ్యం : లోతుకుంటలోని సర్వే నెంబర్లు- 1, 2లలో ఉన్న నలభై ఎకరాల భూములు శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ స్వాధీనంలో ఉన్నాయి. ఈ భూముల్లో హైడ్రా జోక్యం చేసుకొని ఫెన్సింగ్ వేసిందని, హైకోర్టు ఉత్తర్వులున్నప్పటికీ లెక్కచేయకుండా హైడ్రా వ్యవహరిస్తోందని శాంతాశ్రీరామ్ కంపెనీ కొద్దిరోజుల క్రితం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. 40 ఎకరాల భూమి శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకే చెందుతుందని న్యాయస్థానం ఉత్తర్వులున్నప్పటికీ హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారని కోర్టుకు తెలిపింది. పలుమార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడుతుండటంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్?పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడిని ఆ హోదా నుంచి తప్పించాలని సీఎస్?ను ఆదేశించింది.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

శనివారం,
ఆస్టు 01, 2026

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



## పరామర్శ యాత్రగా కాకుండా, బలప్రదర్శన యాత్రగా చేయడం విడ్డూరం



**కాకినాడ, జులై 31:** ప్రపంచంలో ఎక్కడైనా చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడం చూశాం గానీ, హత్య చేసిన వ్యక్తిని పరామర్శించడం వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కే చెల్లిందని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశా రు. శుక్రవారం కాకినాడ జిల్లాలోని అన్నవ రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇది పరామర్శ యాత్రగా కాకుండా, బలప్రదర్శన యాత్రగా మాజీ సీఎం జగన్ చేయడం విడ్డూ రంగా ఉ ందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవ పండగ వాతావరణంలో ఉంటే.. వైఎస్ జగన్ ఓర్వలేనితనంతో అలజడులు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నీరు పారించాలని చూస్తుంటే, గొడ్డలి పార్టీ రక్తాన్ని పారించాలని చూస్తోందని మంత్రి నిమ్మల మండిపడ్డారు. దారిన పోయే దానయ్య చనిపోతే నష్టమేంటని వైఎస్ జగన్ మాట్లాడుతున్నారని చెప్పారు. దానయ్యకు 45 ఏళ్ళు వచ్చాయి.. వయసైపోయిన వ్యక్తి చనిపోతే నష్టమేంటని ఆయన ప్రశ్నిస్తున్నారని అన్నారు. మరి 54 ఏళ్ళు వచ్చిన గొడ్డలి పార్టీ అధినేతకు కూడా వయసై పోయినట్లే కదా? అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఖాకీ డ్రెస్ అన్నా.. మహిళలన్నా గొడ్డలి పార్టీ నాయకుడికి గౌరవం లేదని విమర్శించారు. ఆడవాళ్ళ జోలికొస్తే అదే ఆఖరి రోజు అని సీఎం చంద్రబాబ వ్యాఖ్యలు.. గొడ్డలి పార్టీకి కూడా వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన వ్యక్తిని కాదని, చంపిన వ్యక్తిని పరామర్శించడం సరికాదని.. మాజీ మంత్రి బొత్స లాంటి వారు కూడా జగన్‌కు ఎందుకు చెప్పలేకపోయారంటూ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని పాటిస్తామని ప్రమాణం చేసిన వ్యక్తి.. హత్య చేసిన వ్యక్తిని ఓదార్చడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు వరద - 830.70 అడుగులకు చేరిన నీరు

**శ్రీశైలం :** జలాశయానికి చాలా రోజుల తర్వాత వరద పోటెత్తింది. కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి శ్రీశైలానికి 1,05,709 క్యూసెక్కుల మేర వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం (ఫీ=నా) 885 అడుగులు కాగా, ప్రస్తుతం నీటి మట్టం 830.70 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 50.26 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులు నీటితో నిండుతుండటంతో రైతులు పంటల సాగుపై ఆశలు పెట్టుకున్నారు. అదనంగా చేరనున్న 25 టీఎంసీల నీళ్లు : బుధవారం ఉదయం 6 గంటలకు నీటి నిల్వ 42.148 టీఎంసీలుగా ఉ ండగా, గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి అది 46.8234 టీఎంసీలకు చేరింది. కేవలం ఒకటిన్నర రోజు వ్యవధిలోనే డ్యామ్‌లోకి 4.67 టీఎంసీల నీరు వచ్చి చేరడంతో, ఆయకట్టు పరిధిలోని రైతుల ఆశలు



చిగురించాయి. గురువారం సాయంత్రం 6 గంటల నాటికి శ్రీశైలం జలాశయంలోకి మొత్తం 85,421 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఇందులో జూరాల ప్రాజెక్ట్ పవర్‌హౌస్ నుంచి 38,225 క్యూసెక్కులు, స్పిల్‌వే గేట్ల ద్వారా 47,196 క్యూసెక్కుల నీరు ఉన్నాయి. గురువారం రాత్రికి ఈ ఇన్‌ఫ్లో (నీటి ప్రవాహం) 1.09 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. ఇదే స్థాయిలో నీటి ప్రవాహం మరో మూడు రోజుల పాటు కొనసాగుతుందని, తద్వారా జలాశయంలోకి అదనంగా సుమారు 25 టీఎంసీల నీరు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. జూరాలకు పెరుగుతున్న ప్రవాహం : వరద ప్రవాహం పెరగడంతో జూరాల జలాశయం నిండుకుండ లా మారింది. గత మూడు రోజులుగా కర్ణాటకలోని ఆల్మట్టి , నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణా నదీ జలాలను దిగువకు విడుదల చేస్తుండటంతో జూరాల వద్ద నీటి మట్టాలు క్రమంగా పెరుగుతున్నాయి. గురువారం ఉదయం జూరాలకు 80,000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. అదే సమయంలో, జలవిద్యుత్ ఉత్పత్తిలో భాగంగా 47,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. శ్రీశైలం వైపు నీటిని విడుదల చేయడానికి 10 గేట్లను ఎత్తివేశారు. ఇటీవల కురిసిన 25 టీఎంసీల నీరు చేరే అవకాశం ఉ ందని వర్షాల కారణంగా, జూరాల జలాశయానికి దాని పరివాహక ప్రాంతం నుంచి నీటి ప్రవాహం పెరుగుతోంది. బుధవారం ఈ జలాశయానికి 3,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ఇందులో 4.657 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం - లొంగిపోతానంటూ సైఫ్ పిటిషన్

వైఎస్సార్సీపీ హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు సైఫ్ అహ్మద్ లొంగిపోయేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఏసీబీ కోర్టులో లొంగుబాటుకు పిటిషన్ వేశారు. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌ను ఆదేశించిన కోర్టు తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసింది. మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన సొత్తును దారి మళ్లించటంలో సైఫ్ ప్రధాన పాత్ర పోషించారనే ఆరోపణలున్నాయి. 2024 ఆగస్టు 9న దుబాయ్‌కు పరారీ: వైఎస్సార్సీపీ హయాం నాటి మద్యం కుంభకోణం ముఠాలో కీలక సభ్యుడు ా10గా ఉన్న షేక్ సైఫ్ అహ్మద్ విజయవాడలోని ఏసీబీ కోర్టులో లొంగుబాటు పిటిషన్ దాఖలు చేశారు. మద్యం డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి లంచాల వసూళ్లలో



ఇతను కీలకమనే ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2024 ఆగస్టు 9న సైఫ్ అహ్మద్ దుబాయ్ పారిపోయారు. గతేడాది మేలో సిట్ అధికారులు సైఫ్ అహ్మద్‌పై లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. కేసులో మిగతా నిందితులు అంతా పట్టుబడటం, స్వదేశానికి తిరిగొస్తే తన అరెస్టు తప్పదని భావించిన సైఫ్ అహ్మద్ మరో గత్యంతరం లేకే లొంగిపోతున్నట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు. మద్యం విక్రయాల లెక్కలన్నీ అతని దగ్గరే: శ్రీకాళహస్తికి చెందిన సైఫ్ అహ్మద్ మద్యం కుంభకోణంలో కీలక నిందితులైన రాజ్ కెసిరెడ్డి, ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డికి ఏజెంట్‌గా వ్యవహరించారు. వైఎస్సార్సీపీ హయాంలో బెవరేజెస్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా పనిచేసిన సత్యప్రసాద్ డేటా ఎంట్రీ ఆపరేటర్ అనూషతో నిత్యం సంప్రదింపుల్లో ఉండేవారు. వీరిద్దరూ మద్యం విక్రయాల డేటాను రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు సైఫ్‌కు చేరవేసేవారు. దాని ఆధారంగా ఏపీ డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి ఎంతెంత లంచాలు వసూలు చేయాలో లెక్కలు కట్టి రాజ్ కెసిరెడ్డికి పంపించేవారురాజ్ కెసిరెడ్డి అలా వసూలు చేసిన లంచాల సొమ్మును దారి మళ్లించేందుకు ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి పెద్ద ఎత్తున డొల్ల కంపెనీలు ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ, బోగస్ పత్రాలు, బిల్లుల సృష్టి, నగదు అక్రమ రవాణాలో సైఫ్ కీలకంగా వ్యవహరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మద్యం కుంభకోణం మూలాలు వెలికి తీస్తుండటంతో రాజ్ కెసిరెడ్డి, ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి ముందు జాగ్రత్త చర్యగా సైఫ్ అహ్మద్‌ను దుబాయ్ పంపించేశారు.

# భోగాపురంలో థింసా నృత్యానికి గిన్నిస్ రికార్డు

**విజయనగరం జిల్లా, జులై 31:** భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన థింసా నృత్యం గిన్నిస్ రికార్డు సృష్టించింది. 16 వేల మంది ఆదివాసీ బాలికలతో థింసా నృత్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. థింసా నృత్యంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. గిన్నిస్ అవార్డును మంత్రి అందుకున్నారు. (శనివారం) భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆదివాసీలు అపూర్వ స్వాగతం పలకనున్నారు. గత మూడు రోజులుగా ఆదివాసీ విద్యార్థినులు రిహార్సల్స్ చేస్తున్న విషయం తెలిసిందే. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఆదివాసీ విద్యార్థినులు తరలివచ్చి ఈ థింసా నృత్యంలో పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా ఏర్పాట్లు..భోగాపురంలోని అల్లూరి



సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఘన స్వాగతం చెప్పేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సంప్రదాయ థింసా నృత్యంతో రేపు (శనివారం) 16 వేల మంది మంది ఆదివాసీ బాలికలు ప్రధానికి స్వాగతం పలకనున్నారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాలు, కళలు ఉట్టిపడేలా అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు అలంకరించారు.

# గోదావరి ఉధృతి పెరుగుతోంది.. ప్రజలు అప్రమత్తంగా ఉండండి’



**కోనసీమ, జులై 31:** గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నేటి(శుక్రవారం) రాత్రికి ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. సుమారు 10 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే, రేపు సాయంత్రానికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. సుమారు 13 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల ఉండొచ్చని అంచనా వేశారు. జిల్లాలోని 19 మండలాలపై వరద ప్రభావం ఉందని కలెక్టర్ వెల్లడించారు. సెంట్రల్ డెల్టా పరిధిలోని 16 - 17 మండలాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 32 లంక గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నాయని, వరద ప్రభావం నేపథ్యంలో జిల్లా అధికారుల సెలవులను మూడు, నాలుగు రోజుల పాటు రద్దు చేసినట్లు తెలిపారు. నీటిమట్టం అంతకంతకూ పెరుగుతున్నందున గోదావరిలోకి ఎవరూ దిగవద్దని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పడవ ప్రయాణాలపై తాత్కాలిక ఆంక్షలు విధించామని, ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

# విద్యుత్ బస్సులతో ఎటువంటి నష్టం కలుగకుండా చర్యలు

ఆర్టీసీలో విద్యుత్ బస్సులు ప్రవేశ పెట్టడంవల్ల వచ్చే సమస్యలు, ఇబ్బందులు అధిగమించేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తామని సంస్థ ఎండీ బాలసుబ్రహ్మణ్యం ప్రకటించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని స్పష్టం చేశారు. ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. ఎండీతో చర్చలు ఫలవంతంగా జరిగాయని ప్రభుత్వం నుంచి వచ్చే స్పందన బట్టి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. విద్యుత్ బస్సుల కొనుగోలు, నిర్వహణ సహా వివిధ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్టీసీ ఉద్యోగులు రెండు నెలలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన క్రమంలో ఆర్టీసీ యాజమాన్యం స్పందించింది. సంస్థ ఎండీ బాలసుబ్రహ్మణ్యం విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో జేఏసీ నాయకులతో



సమావేశమయ్యారు. చర్చలు మూడున్నర గంటలసేపు సుదీర్ఘంగా సాగాయి. సమావేశం తర్వాత ఎండీ, జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. ‘90 శాతం అంశాలపై సానుకూల స్పష్టత వచ్చిం దని, విద్యుత్ బస్సుల కొనుగోలు, నిర్వహణకు సంబంధించిన ఇబ్బందులు, సమస్యలపై ముఖ్యమంత్రి, ఐటీ, రవాణా మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని ఎండీ చెప్పారని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2, మంగళం డిపోల లో వివిధ మరమ్మత్తు పనులు జరుగుతు న్నాయని, పూర్తయిన తర్వాత విద్యుత్ బస్సులతోపాటు సాధారణ బస్సులు కూడా నడుపుతామని హామీ ఇచ్చారన్నారు. దశలవా రీగా విద్యుత్? బస్సులు: 750 విద్యుత్ బస్సులు ఆగస్ట్ 17 నుంచి ఈ ఏడాది చివరి నాటికి దశల వారీగా సంస్థలో ప్రవేశ పెడతామని, అలాగే స్త్రీ శక్తి పథకం రద్దీ తట్టుకునేందుకు అదనంగా 500 సీఎన్జీ బస్సులు కూడా కొనుగోలు చేసే ప్రతిపాదన ఉందని సంస్థ ఎండీ తెలిపారు. ఆర్టీసీని ప్రైవేటీకరించవద్దని, అది ప్రభుత్వ పరిధిలోనే కొనసాగాలని, ఏ ఒక్క డ్రైవర్‌ని కానీ, కండక్టర్‌ని కానీ, ఇతర ఉద్యోగిని కానీ విధుల నుంచి తొలగించవద్దని, ఇతర డిపోలకు బదిలీ చేయవద్దని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారని ఎండీ తెలిపారు. అన్ని అంశాలపై జరిపిన చర్చలు సఫలం అయ్యాయని అన్నారు. బదిలీ ఉద్యోగులను తిరిగి స్వస్థానాలకు తీసుకొస్తాం: ప్రస్తుతం మూసి వేసిన డిపోల్లో నుంచి ఇతర డిపోల్లోకి సర్దుబాటు చేసిన సిబ్బందిని అవి తెరిచిన తర్వాత తిరిగి తీసుకొస్తామని ఎండీ తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది సహనం, ఓపికతో సేవలు అందిస్తుంటారని అలాంటి వారిపై దాడులు చేయడం ఏ మాత్రం సరికాదని దాడులు చేసే వారిపై కేసులు పెట్టాలని, ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని డీజీపీ, జిల్లా ఎస్పీల దృష్టికి అంశంపైనా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రెండు వారాల్లో ప్రకటిస్తామని ఎండీ చెప్పారు. జరిగాయని సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చారని ఆర్టీసీ ఐకాస ప్రతినిధులు తెలిపారు. మినిట్స్ వచ్చిన తర్వాత రాష్ట్ర కమిటీతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

# ‘థింసా’తో అదరగొట్టిన గిరిజన కళాకారులు - గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కైవసం


**భోగాపురం:** భోగాపురంలో ఒకేవేదికపై ప్రదర్శించిన థింసా నృత్యం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సృష్టించింది. 13 వేల మంది గిరిజన కళాకారుల చేత ఒకేసారి ఒకే వేదికగా థింసా నృత్యాన్ని కళాకారులు ప్రదర్శించారు. గతంలో 11 వేల మంది థింసా నృత్యం ప్రదర్శన చేశారు. తాజాగా ప్రధాని మోదీ పర్యటన నిమిత్తం ఆయనకు ఘనంగా స్వాగతం తెలిపే క్రమంలో 13 వేల మంది గిరిజన కళాకారుల చేత థింసా నృత్య ప్రదర్శన చేపట్టారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల సమక్షంలో కళాకారులు రిహార్సల్స్ చేశారు. ఒకేసారి 13 వేల మంది థింసా నృత్య ప్రదర్శన చేయడంతో కూటమి ప్రభుత్వం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకుంది. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును ప్రతినిధులు ప్రదానం చేశారు. థింసాతో స్వాగతం: భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ



విమానాశ్రయ ప్రారంభోత్సవం సందర్భంగా 13 వేల మందికి పైగా బాలికలు, మహిళలు థింసా నృత్యం చేయనున్నారు. ఈ నేపథ్యంలో పాడేరు, పార్వతీపురం, సీతంపేట, రంపచోడవరం ఐటీడీఏల పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థినులు, మహిళలు భోగాపురంలో సామూహికంగా అభ్యాసం చేశారు. ఒక్కో బాక్స్?లో 50 మంది చొప్పున 275 బాక్స్?ల్లో బాలికలు, మహిళలు ఉండగా 64 మంది శిక్షకులు సాధన చేయించారు. ప్రధాని మోదీ పర్యటనతో మళ్లీ థింసాకు పూర్వవైభవం తీసుకొచ్చేలా రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఆగస్టు 1న భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రానున్న ప్రధాని నరేంద్రమోదీకి ప్రత్యేకంగా 13 వేలకు పైగా గిరిజన విద్యార్థులు నృత్యంతో ఘనస్వాగతం పలికేలా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మూడు రోజులుగా భోగాపురం మైదానంలో విద్యార్థులు సాధన చేశారు. గిరిజన సంస్కృతిని వైభవాన్ని దేశంతోపాటు ప్రపంచానికి చాటిచెప్పే బృహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# అభివృద్ధిని చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారు

**విశాఖపట్నం, జులై 31:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరోసారి విరుచుకుపడ్డారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రాకు మణిహారమని గుర్తు పెట్టుకో జగన్ అని అన్నారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు తెలిపారు. అభివృద్ధిని చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు. కేవలం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ఆటంకం కలిగించేందుకే విశాఖకు జగన్ వచ్చారని ఆరోపించారు. కుతంత్రాలతో అభివృద్ధిని ఆపలేరని పల్లా అన్నారు. రానున్న కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని వెల్లడించారు. గాజువాక నుంచి125, జిల్లా మొత్తం 5000 వేల బస్సుల్లో 5 లక్షల మంది ప్రజలు భోగాపురం అంతర్జాతీయ



విమానాశ్రయాన్ని ప్రత్యేకంగా దర్శించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టును నిర్మించడం వల్ల అంతర్జాతీయంగా వ్యాపారస్థులు ఉత్తరాంధ్రకు రావడం అలాగే పరిశ్రమలు స్థాపించడానికి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రావడం వల్ల ఎన్నో పరిశ్రమలు వచ్చాయని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్ర..